# జనవరి - 2014

# రాశిఫలాలు

# <u>వృషభం</u>

**మొదటి వారం :** గృహ సంబంధమైన విషయములు అనుకూలంగా, ప్రోత్సాహకరంగా ఉంటాయి. కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ఎంతగానో ఉపకరిస్తాయి. దీర్ఘాలోచనలు చేస్తారు. ప్రజా సంబంధాలను విస్తృత పరచుకోవడానికి అధిక ప్రాధాన్యతనిస్తారు. సాఫ్ట్‌వేర్ రంగంలోని వారికి, చిన్నతరహా పరిశ్రమల వారికి అనుకూలంగా ఉంటుంది. వివాదాస్పద అంసాలను సామరస్యంగా పరిష్కరించుకోగలుగుతారు. కీలక విషయాలలో జీవిత భాగస్వామి సలహాలను పాటిస్తారు. స్త్రీ సంతానం పట్ల విశేష ప్రేమాభిమానాలు కనబరుస్తారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పొదుపు పథకాలపై దృష్టిని సారిస్తారు. నిత్యం కనకధారాస్తోత్రం పఠించండి.

**రెండవ వారం :** ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. వ్యవహారాలలో విజయం సాధిస్తారు. నూతన కాంట్రాక్టులను కైవసం చేసుకుంటారు. వివాహ, ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. సోదరుల నుండి ఆస్తి, ధన వస్తు లాభాలు పొందుతారు. పనులు అప్రయత్నంగా పూర్తి కాగలవు. భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఉద్యోగాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది. పారిశ్రామిక రంగాల వారికి సన్మాన యోగం ఉంటుంది. షేర్లు,భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. ప్రయాణాలలో నూతన మిత్రులతో పరిచయాలు ఏర్పడతాయి.

**మూడవ వారం :** పనులలో విజయం సాధిస్తారు. ఇంటాబయటా అనుకూలంగా ఉంటుంది. దూరపు బంధువులను కలుసుకుని ఆనందంగా గడుపుతారు. రాజకీయ నాయకులతో పరిచయాలు ఏర్పడతాయి. పాత బాకీలు వసూలవుతాయి. ప్రత్యర్థులను మీ దారికి తెచ్చుకుంటారు. వ్యక్తిగత విషయాలలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు. సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. చర్చలు ఫలిస్తాయి. వాహనాలు, ఆభరణాలు, స్థలాలు కొనుగోలు చేస్తారు. వివాహ, ఉద్యోగ యత్నాలు సాగిస్తారు. జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలు చేపడతారు. నూతన వస్తు, వస్త్రాలను కొనుగోలు చేస్తారు.

**నాలుగవ వారం :** ముఖ్యమైన విషయాలలో నిదానం అవసరం. అర్థంలేని రాజకీయాలతో కాలాన్ని వ్యర్థం చేసే వారి వలన చికాకులు ఏర్పడతాయి. ఆదాయ, వ్యయాలు సరిసమానంగా ఉంటాయి. మీ మాటల చాతుర్యంతో ప్రయోజనాలను పరిరక్షించుకోగలుగుతారు. బంధువులకు సంబంధించి కొన్ని వ్యవహారాలను మీరు నిర్వహించవలసి వస్తుంది. ఆరోగ్యపరంగా వైద్యుని సంప్రదించవలసి రావచ్చు. వినూత్నమైన మీ ఆలోచనలను అర్థం చేసుకోగల సన్నిహిత వర్గం కోసం అన్వేషిస్తారు. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

# ఫిబ్రవరి - 2014

# రాశిఫలాలు

## <u>వృషభం</u>

**మొదటి వారం :** నూతన కార్యక్రమాలను ప్రారంభించడానికి గాను కావలసిన వనరులను సమీకరణ చేసుకుంటారు. సాంకేతిక కారణాల వలన పనులు నిదానంగా సాగుతాయి. ఆలసత్వం ఏర్పడుతుంది. హానికలిగించే నిజం కన్నా హాయి గొలిపే అపద్ధమే మేలని గ్రహించండి. పట్టువిడుపు ధోరణి కనబరచండి. గతంలో దూరమైన సన్నిహిత వర్గం తిరిగి మీకు చేరువ అయ్యే సూచనలు గోచరిస్తున్నాయి. కొన్ని బాధ్యతల నుండి ఉద్దేశ్యపూర్వకంగానే తప్పుకుంటారు. కళాసాహిత్యరంగాలలో అభిరుచిని కనబరుస్తారు. అర్హతలను నిర్దేశించేది ధనమేనని రూఢీ చేసుకుంటారు. నిత్యం ఆరాళికుంకుమతో మహాలక్ష్మీ అమ్మవారిని అర్చించండి.

**రెండవ వారం :** ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. ఋణాలు కొంతవరకు తీరతాయి. వృత్తి. వ్యాపారాలు ఆటుపోట్లు ఎదురైనా అధిగమిస్తారు. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండండి. జిల్లేడు వత్తులతో నిత్యం దీపారాధన చేయటం చెప్పదగిన సూచన. కుటుంబ సమస్యలు కొంత వరకు తీరతాయి. బంధువుల నుండి మాట సహాయం పొందుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. సంఘసేవా కార్యక్రమాలకు మీ వంతు సహాయ సహకారాలను అందిస్తారు. ఒకరి ప్రేమయం వలన ఎంతో వివాదాస్పదం అవుతుందనుకున్న పని సానుకూల పడుతుంది.

**మూడవ వారం :** ఆదాయ వ్యయాలలో సమతుల్యత లోపించకుండా జాగ్రత్తలు తీసుకుంటారు. మీ అంచనాలు ఫలిస్తాయి. విదేశీయాన యత్నాలు కలిసి వస్తాయి. కృషి వ్యర్థము కాదు అన్న సంగతి కొన్ని సంఘటనల వలన ఋజువు అవుతుంది. ప్రతిష్టకు పోకుండా చర్చలతో సమస్యలను పరిష్కరించు కుంటారు. ప్రత్యర్థుల రాజకీయ పలుకుబడి మీ విషయంలో పని చేయదు. మానసిక ప్రశాంతతకుగాను యోగావంటి వాటిపైన దృష్టిని సారిస్తారు. గతంలో ఒదులుకున్న అవకాశాలను తిరిగి దక్కించుకునే యోచనలు చేస్తారు. వివిధ రకముల వృత్తుల వారు వ్యాపారులకు వ్యక్తిగత నైపుణ్యములను నిరూపించు కోవడానికి వేచి ఉంటారు.

**నాలుగవ వారం :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. వ్యవహారాలలో పురోగతిని సాధిస్తారు. పాత మిత్రులను కలుసుకొని ఆనందంగా గడుపుతారు. చిరకాల కోరిక నెరవేరుతుంది. వివాహ ఉద్యోగ యత్నాలు అనుకూలిస్తాయి. కార్యాలయంలో మీ శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి అనుకూల ఫలితాలు గోచరిస్తున్నాయి. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు. ఆకస్మిక ధనలాభం పొందుతారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. వాహనాలు, గృహాలు కొనుగోలు చేస్తారు. సోదరుల నుండి అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు.

# మార్చి - 2014
# రాశిఫలాలు
# <u>వృషభం</u>

**మొదటి వారం :** కుటుంబంలో కొన్ని శుభకార్యాలకు ఈ వారంలో తలపెట్టిన శుభకార్య ప్రయత్నాలు సానుకూల పడతాయి. తాత ముత్తాతల నుండి వచ్చిన కొన్ని ఆస్థి పాస్తులను అమ్మటానికి లేదా తనఖా ఉంచటానికి మీపై వత్తిడి రావచ్చు. ఇరుగుపొరుగు వారితో స్నేహం బలపడుతుంది. రాజకీయాలలో, కార్మిక సంఘాలలో, పనిచేసే వారికి సంఖ్యా బలము మునుపటికన్నా పెరుగుతుంది. వృత్తిపరంగా తలపెట్టిన కొన్ని పనులలో విజయాలను చవి చూస్తారు. వాజ్యాలు, కోర్టుల ఫలితాలు మీకు అనుకూలంగా పరిణ మిస్తాయి. నిత్యం ఇష్టదేవతా సన్నిధిలో అష్టమూలికా తైలంతో దీపారాధన చేయడం చెప్పదగిన సూచన.

**రెండవ వారం :** ధనాదాయం బావుంటుంది. ఎన్నాళ్ళుగానో ముడిపడని స్థిరాస్థి వ్యవహారంలో మీకనుకూలంగా నిర్ణయం తీసుకోబడుతుంది. వివాహాది శుభకార్యాలకు చేసే ప్రయత్నాలు ఆశా జనకంగా వుంటాయి. ఈ వారంలో మీరు కేంద్రీకరించి తలపెట్టిన ప్రతిపని కార్యరూపం దాలుస్తుంది. అంటే మీ ఆలోచనలు ఫలిస్తాయన్నమాట. స్వయం వృత్తిలో ఉన్న వారికి ఉన్న ఫళంగా పెను మార్పులు జరగకపోయినా అభివృద్ధి క్రమ వృద్ధిగా వుంటుంది. నివసించే గృహము లేదా వ్యాపార స్థలము మొదలైన వాటికి తలపెట్టిన మార్పులు, చేర్పులుకు ఈ వారం అనుకూలంగా వుంటుంది. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**మూడవ వారం :** స్పెక్యులేషన్ జోలికి పోకుండా ఉండవలసిన వారం. పనులు నిదానంగా పూర్తవుతాయి. వృత్తి ఉద్యోగాలలో, వ్యాపారంలో మీకు సమాన స్థాయి పోటీగా కొన్ని సంఘటనలు,వ్యక్తులు ఎదురు కావచ్చు.అన్ని విషయాలను బాగా ఆలోచించి మొదలు పెట్టడం నిర్వర్తించడం చేయవలసిన వారమిది. డబ్బు, లేదా విలువైన వస్తువుల రవాణాలో మెళకువతో సంచరించండి. మాతృ సంబంధీయ వర్గీయుల నుండి సహాయ సహకారాలు లభిస్తాయి. పైరవీలు చేసే వారికి దూరంగా ఉండండి. కృషి లోపం లేకుండా జాగ్రత్తలు వహించండి.

**నాలుగవ వారం :** ఆర్థిక వ్యవహారాలను వాయిదా వేయండి. జీవితభాగస్వామితో అభిప్రాయ భేదాలు పొడసూపుతాయి. ఆహార నియమాలు పాటించడం అన్ని విధాలా శ్రేయస్కరం. మీరు ఎంతగా శ్రమించిన పనలు నిదానంగా సాగుతాయి. ఉపయుక్తం లేని ఖర్చులు చోటు చేసుకుంటాయి. అయితే అచిరకాలంలోనే బంగారు బాటగా భవిష్యత్తు కనబడుతుంది. ఇందువలన ఉత్సాహవంతంగా ఉంటారు. మిత్రబృందాలు అండగా నిలుస్తాయి. విహారయాత్రలు చేస్తారు. కఠినమైన నిర్ణయాలను తీసుకుంటారు. వాటిని అమలు పరచడానికి సమయం కోసం వేచి ఉంటారు.

# ఏప్రిల్ - 2014

# రాశిఫలాలు

# వృషభరాశి

**మొదటి వారం :** అప్రయత్న కార్యసిద్ధి. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. మీ ఊహలునిజమవుతాయి. ఆర్థిక విషయాలలో పురోగతిని సాధిస్తారు. ఋణ బాధలు కొంత తీరతాయి. దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. తీరతాయి. బంధుమిత్రులను కలుసుకొని ఉత్సాహంగా గడుపుతారు. సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. భాగస్వామ్య వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. కార్యాల యంలో సాటి ఉద్యోగస్తులతో మాట పట్టింపులు వస్తాయి. నిత్యం నాగసింధూరం ధరించండి.

**రెండవ వారం :** పొదుపుపైన దృష్టిని సారిస్తారు నూతన పెట్టుబడుల విషయంలో తొందరపాటు వద్దు. వ్యవహారాలలో నిదానంగా వ్యవహరించండి. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండండి. వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలను అధిగమిస్తారు. నిత్యం తెల్లజిల్లేడు వత్తులు అష్టమూలికా తైలంతో కలిపి దీపారాధన చేయండి. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. వారాంతంలో అందే ఆహ్వానం మిమ్మల్ని సందిగ్ధావస్థలో పడవేస్తుంది.

**మూడవ వారం :** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదుర్చుకుంటారు. కోర్టు కేసుల నుండి బయటపడతారు. దూరపు బంధువుల నుండి శుభవార్తలను అందుకుంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగులకు అనుకూల కాలం. రాజకీయ కళారంగాల వారికి యోగదాయకంగా ఉంటుంది. షేర్లు, భూముల క్రయవిక్ర యాలలో ఆచితూచి వ్యవహరించడం చెప్పదగిన సూచన. మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. నిత్యం సిద్ధగంధంతో శ్రీవేంకటేశ్వర స్వామి వారిని పూజించడం చెప్పదగినది.

**నాలుగవ వారం :** కొత్త కోర్సులు మరియు ఆధునిక విద్యా విషయ నిర్ణయాలను అమలు చేయడానికి అనువైన వారం. అప్పు ఇవ్వడం తీసుకోవడం రెండూ కూడదు. అమ్ముడు పోకుండా ఉన్న స్థలముల విషయమై ఒక అవగాహనకు రాగలుగుతారు. బహుమతులను ఇవ్వడం లేక స్వీకరించడం జరుగుతుంది. తమ సలహాలు, సూచనలతో మిమ్ములను విసిగించేవారు అధికంగా ఉంటారు. అలౌకిక శక్తుల పట్ల ఆకర్షితులవుతారు. వనసంరక్షణ పట్ల శ్రద్ధను కనబరుస్తారు. ఆర్థిక పరమైన లెక్కలతో తలమునకలై ఉంటారు. కుటుంబ సభ్యుల ఆదరాభిమానాలు చాలా సందర్భాలలో కొండంత అండగా నిలుస్తాయి.

# మే - 2014
# రాశిఫలాలు
# <u>వృషభం</u>

**మొదటి వారం :** నూతన వ్యక్తులతో  పరిచయాలు ఏర్పడతాయి. కుటుంబ సభ్యులనుకలిసి ఆనందంగా గడుపుతారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ప్రత్యర్థులు మీ పై వేసే ఎత్తులను చిత్తు చేయగలుగు తారు. విలువైన వస్తువులను, ఆభరణాలు, స్థలాలు కొనుగోలు యత్నాలు సాగిస్తారు. ఉన్నత ఉద్యోగ, విద్యావ కాశాలు దక్కుతాయి. బంధువుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. విందు, వినోదాలలో పాల్గొంటారు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. వృత్తి, వ్యాపారాలలో కొన్ని ఇబ్బందులు ఎదురౌతాయి. మిత్రుల కష్టాలను కూడా మీవిగా భావించి కష్టపడతారు. నిత్యం నాగసింధూరం ధరించండి.

**రెండవ వారం :** వివాహాది శుభకార్యాలలో పాల్గొంటారు. ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ ఒక లేఖ వలన లాభపడతారు. మొహమాటానికి పోయి కొన్ని పనులను నిర్వహించ వలసి వస్తుంది. మీ పరిధులు మరింతగా విస్తరిస్తాయి. ఎక్కువగా శ్రమిస్తారు. అదే స్థాయిలో ఫలితాలు సాధిస్తారు. వివిధ రకముల వృత్తిల వారికి, వ్యాపారస్తులకు వ్యక్తిగత నైపుణ్యమును నిరూపించుకోవడానికి అవకాశాలు లభిస్తాయి. స్వల్పంగా ఋణాలు చేస్తారు. చెవి,ముక్కు, గొంతు సంబంధింత ఇబ్బందులు ఏర్పడతాయి. ఇరువర్గములతో  సఖ్యత మంచిది కాదని తెలిసినా పరిస్థితుల ప్రాబల్యానికి లోబడి ఇటువంటివాటికి తలవంచుతారు.

**మూడవ వారం :** గృహ సంబంధమైన విషయాలకు గాను అధికంగా ఖర్చు చేయవలసి వస్తుంది. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. ముందుగా రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారమే నడచుకొంటారు.  లబ్దిని పొందుతాఉ. లోకం పోకడను తెలియపరిచే సంఘటనలు చోటుచేసుకుంటాయి. పాత పరిచయాలు బలమైన స్నేహాలుగా మారతాయి. ఆహార సంబంధమైన, వస్త్ర సంబంధమైన వ్యాపారస్తులకు అనుకూల్. విదేశీయాన ప్రయత్నాలు కూడా ఫలించే సూచనలు ఉన్నాయి. కొత్త బ్యాంక్ అకౌంట్లను ప్రారంభిస్తారు. నిత్యం ఆరావళి కుంకుమతో శ్రీమహాలక్ష్మీ అమ్మవారిని పూజించడం చెప్పదగిన సూచన.

**నాలుగవ వారం :** కార్యాలయంలో మీ స్థాయి పెరుగుతుంది. బరువు బాధ్యతలు కూడా అదే స్థాయితో పెరుగుతాయి. సామాజిక న్యాయములు సంఘటనలు కొన్ని కార్యక్రమములకు ఇబ్బందిని కలిగిస్తాయి. ఎదుటివారి మనస్తత్వాలు అర్థం చేసుకోవడంకష్టంగా పరిణమిస్తుంది. ఆరోగ్యం నలతగా ఉంటుంది. వైద్యుని మార్పు చేస్తారు. లేత రంగులు లాభిస్తాయి. కనుమరుగైన వస్తువులు తిరిగి మీకు లభించే సూచనలు గోచరిస్తున్నాయి. స్త్రీ సంతానం పట్ల విశేష ప్రేమాభిమానాలను కనబరుస్తారు. మధ్యవర్తిత్వాలు రాయబారాలు, పంచాయితీలు ఎగ్రిమెంట్లు కొద్దిపాటి ఒడిదుడుకులతో సాగుతాయి.

# జూన్ - 2014

# రాశిఫలాలు

## <u>వృషభం</u>

**మొదటి వారం :** కొత్త పనులకు శ్రీకారం చుడతారు. సన్నిహితుల నుండి సహాయం అందుతుంది. పర్యటనలు ఫలప్రదమవుతాయి. పోటీపరీక్షలలో విజయం సాధించగలుగు తారు. సాంకేతిక విద్యా వకాశాలు లభిస్తాయి. వివాహ,ఉద్యోగ యత్నాలలో అనుకూలత ఏర్పడుతుంది. వ్యాపారాలు విస్తరిస్తాయి. రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి విదేశీ పర్యటనలు వుంటాయి. షేర్లు, భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. సన్నిహితులతో కలిసి విందు, వినోదాలలో పాల్గొంటారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. నిత్యం సిద్ధగంధంతో శ్రీవేంకటేశ్వర స్వామి వారిని పూజించడం చెప్పదగినది.

**రెండవ వారం :** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. తనఖా వస్తువులను విడిపిస్తారు. కుటుంబ సభ్యులను కలిసి సంతోషంగా గడుపుతారు. ఆస్తి వివాదాలు తీరి లబ్దిని పొందుతారు. మాటల చాతుర్యంతో అందరినీ ఆకట్టుకుని ముఖ్యమైన పనులను విజయవంతంగా పూర్తి చేయగలుగుతారు. అపోహలు తొలగి కుటుంబ సభ్యులతో సంబంధ బాంధవ్యాలు మరింత గట్టి పడతాయి. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగులకు విధినిర్వహణలో ఆటంకాలు, చిక్కులు ఎదురవుతాయి. ఓర్పుతో వ్యవహరించడం చెప్పదగిన సూచన. నిత్యం ఇష్టదేవతా సన్నిధిలో అష్టమూలికా తైలంతో లక్ష్మీతామర వత్తులను ఉంచి దీపారాధన చేయండి.

**మూడవ వారం :** అనుకున్న బదిలీ లభిస్తుంది. ప్రచురణ, స్టేషనరీ వ్యాపారస్తులకు అనుకూలం. నిర్మొహమాట వైఖరిని అవలంబిస్తారు. సహోదర, సహోదరీ వర్గమునకు మీ శక్తికి మించి సహాయ సహకారములను అందిస్తారు. పొదుపు చేసిన ధనాన్ని కొత్త పెట్టుబడిగా పెడతారు. లిటిగేషన్ మనస్తత్వము కలిగిన వారి వలన చికాకులు తప్పక పోవచ్చు. సంతాన పురోగతి మీరు ఊహించిన దానికన్నా మెరుగ్గా ఉంటుంది. ఆశించిన విధంగా కాకపోయినా బ్యాంకు ఋణాలు మంజూరు అవుతాయి. గృహమందు కొన్ని సౌకర్యములను ఏర్పరచుకుంటారు. నిత్యం మెడలో ఇంద్రాణిరూపును ధరించడం మీకు చెప్పదగినది.

**నాలుగవ వారం :** వ్యాపార పరమైన చర్చలు ఊపందుకుంటాయి. అంతంతమాత్రము గానే ఉన్న పరిచయము లను గట్టిపరచుకునే యత్నాలకు ఈ వారం అనుకూలంగా ఉంటుంది. మిత్రుల నుండి మందలింపులను ఎదుర్కొంటారు. రాని బాకీ వసూలు తలకు మించిన భారం అవుతుంది. గతంలో చేయించిన ఇన్సూరెన్స్‌లు ఉపయోగకారిగా పరిణమిస్తాయి. కొంతధనాన్ని అడ్వాన్సులుగా ఇస్తారు. ఉద్యోగస్తులకు అనుకూలంగా ఉంటుంది. శాశ్వత ప్రయోజనాలు చేకూర్చే అధికార పత్రాల మీద సంతకములు జరుగవచ్చు.

# జూలై - 2014
# రాశిఫలాలు
## <u>వృషభం</u>

**మొదటి వారం :** దేవాలయ సందర్శనం చేసుకుంటారు. వృత్తి, ఉద్యోగాలపరంగా చెప్పుకోదగిన మార్పులు గోచరించడం లేదు. గాడితప్పుతున్నాయని భావించిన వ్యవహారాలను క్రమపద్ధతిలో నడిపించటానికి కృషి చేస్తారు. అనవసర విషయములతో ఈ వారం కాలయాపన అయ్యే సూచనలు గోచరిస్తున్నాయి. ఆదాయ వ్యయాలలో సమతుల్యత ఏర్పడుతుంది. కీలకమైన నిర్ణయాలను తీసుకుంటారు. భవిష్యత్ ప్రయోజనాల దృష్ట్యా కొత్త పెట్టుబడులను పెడతారు. విందు,వినోద కార్యక్రమాలలో నూతన పరిచయాలు ఏర్పడతాయి. ఉపకరించేవిగా ఉంటాయి. కీళ్ళ నొప్పులు, వెన్నునొప్పులు బాధిస్తాయి. నిత్యం నాగసింధూరం ధరించండి.

**రెండవవారం:** చేపట్టిన కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేస్తారు. భూములకు సంబం ధించి అగ్రిమెంట్లు చేసుకుంటారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న అవకాశాలు లాభిస్తాయి. ప్రముఖు లతో ఉత్తరప్రత్యుత్తరాలు సాగిస్తారు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. వ్యవసాయదారులకు పెట్టుబడులు అందుతాయి. వివాహ, ఉద్యోగ యత్నాలు సాగిస్తారు. సాంకేతిక పరిశోధనా రంగాల వారికి అప్రయత్న కార్యసిద్ధి ఇంటా,బయటా ప్రోత్సాహకరంగా ఉంటుంది.కాంట్రాక్టులు కైవసం చేసుకుంటారు. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. వాహన యోగం.

**మూడవ వారం :** ఆర్థిక లావాదేవీలు కాస్త ఊరటను కలిగిస్తాయి. దూరప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. పనులలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. ప్రయత్నాలు అనుకూలిస్తాయి. భూ,వివాదాలు తీరి లబ్దిని పొందుతారు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలను చేపడతారు.నూతన విద్యా, ఉద్యోగావకాశాలు లాభిస్తాయి. ఆలోచనలకు కార్యరూపాన్ని ఇచ్చి నూతన వ్యాపారాలను ప్రారంభించే సూచనలు ఉన్నాయి. నిష్కారణమన అసూయాద్వేషాలు బాధిస్తాయి.

**నాలుగవ వారం :** ఈ వారం చేపడుతున్న కార్యక్రమాలకు ఉన్నతాధికారుల అండదండలు లభిస్తాయి. కార్యాలయంలో మీ పరోక్షంలో జరుగుతున్న కొన్ని విషయాలు వెలుగుచూస్తాయి. రాజకీయ విభేదములకు ఆస్కారమున్నది. తండ్రి సమకాలీనులను కలుసుకుని వారి ఆశీర్వాదాలను అందుకుంటారు. అధిక శ్రమ, ప్రయాస అలసట తప్పకపోవచ్చు. బ్యాంకింగ్ రంగంలోని వారు ముఖ్యంగా జాగరూకతతో మెలగవలసి ఉంటుంది. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

# ఆగస్టు - 2014

# రాశిఫలాలు

## వృషభం

**మొదటి వారం :** ఆర్ధికపరమైన లావాదేవీలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. దీర్ఘకాలిక ఋణాలు తీరతాయి. నూతన పెట్టుబడులకు తగిన సహాయం అందిస్తారు. ఇంటాబయటా ఏర్పడిన సమస్యలు తీరతాయి. మీప్రగతిని చూసి అసూయ చెందేవారి సంఖ్య అధికమవుతుంది. శత్రువులు సైతం మిత్రులుగా మారుతారు. స్థిరాస్తి వివాదాలు తీరి లబ్దిని పొందుతారు. కోర్టు కేసుల నుండి బయటపడతారు. పట్టుదలతో, ఓర్పుతో ముందుకు సాగుతారు. పాత మిత్రుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. గృహం,స్థలాలు కొనుగోలు చేస్తారు. కుటుంబంగా శుభకార్యాలకు హాజరవుతారు. నిత్యం ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీ అమ్మవారిని అర్చించండి.

**రెండవ వారం :** నూతన వ్యాపారాలను ప్రారంభిస్తారు. గతానుభవముల వలన కొన్ని సమస్యల నుండి మీరు నేర్పుతో బయటపడతారు. కళా,కథా,సాహిత్య సినీరంగాల వారికి అనుకూలం. శుభలేఖలను అందుకుంటారు. మూఢనమ్మకములను వదిలి పెట్టండి. సంతానము యొక్క విద్యావిషయమై దృష్టిని కేంద్రీకరిస్తారు. నిర్మాణపు పనులలో వేగం కనబడుతుంది. మీ ఆధ్వర్యంలో నడిచే సంస్థలకు కొన్ని అవార్డులు లభించవచ్చు. ఈ వారం మీరు చేసే దర్యాప్తులో కొన్ని ముఖ్యరహస్యాలు తెలుస్తాయి. లావాదేవీలు క్లైయిమ్స్, ఆర్థిక పథకములు నిధుల వినియోగ విషయములో శ్రద్ధను వహించాలి.

**మూడవ వారం :** ప్రభుత్వరంగంలోని వారికి అనుకూలం. తీర్థయాత్రలు చేసే సూచనలున్నాయి. వాహన, గృహం శుభకార్యం సంబంధమైన విషయాలకు గాను ఎక్కువగా ఖర్చు చేయవలసి వస్తుంది. విదేశీ ఉద్యోగ విషయంలో అనుకూలత ఏర్పడుతుంది. చిన్ననాటి స్నేహితులను కలుసుకొనటం వలన గత స్మృతులను జ్ఞప్తికి తెచ్చుకుంటారు. సేవాకార్యక్రమములకు గాను చందాలను పోగు చేస్తారు. మీ ప్రతిష్ట పెరుగుతుంది. మంచి వ్యక్తిగా, మధ్యవర్తిగా పేరును గడిస్తారు. ఆరోగ్య విషయమై తగు జాగ్రత్తలు అవసరం. నిత్యం ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీ అమ్మవారిని పూజించడం మీకు చెప్పదగిన సూచన.

**నాలుగవ వారం :** జీవితభాగస్వామి సలహాతో కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆర్థికపరిస్థితి ఆశావహంగా ఉంటుంది. వ్యవహారాలలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. నూతన పరిచయాలు ఏర్పడతాయి. ఇంటాబయటా మీదే పై చేయిగా ఉంటుంది. అస్తి వివాదాలు తీరి లబ్దిని పొందుతారు. కాంట్రాక్టులు దక్కుతాయి. భాగస్వామ్య వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. నూతన ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. సన్నిహితులతో కలిసి విందు, వినోదాలలో పాల్గొంటారు. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

# సెప్టెంబరు - 2014
# రాశిఫలాలు
## వృషభం

**మొదటి వారం :** పనులలో ఎదురైన ఆటంకాలను అధిగమిస్తారు. ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉంటుంది. నూతన పెట్టుబడులలో తొందరపాటు నిర్ణయాలు వద్దు. ప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. కోర్టు కేసులు నిదానంగా పరిష్కారమవుతాయి. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండండి. నిత్యం లక్ష్మీతామర వత్తులతో దీపారాధన చేయండి. సన్నిహితుల నుండి సహాయ సహకారాలు అందుకుంటారు. ఉద్యోగులకు ఆకస్మిక బదిలీల సూచన. క్రయవిక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు. సంతాన విద్యావిషయమై ఎక్కువగా యోచన చేస్తారు. ఆధ్యాత్మిక గ్రంధపఠనం చేస్తారు.

**రెండవ వారం :** స్పష్టమైన విధానాలను అవలంబిస్తారు. పోటీ తత్వాన్ని పెంచు కుంటారు. పాదముల బాధలు, వళ్ళు నొప్పులు, కీళ్ళ నొప్పులు బాధించే సూచనలున్నాయి. చాలా వరకు విషయాలలో సమర్థ వంతంగా నిర్మొహమాటంగా ప్రవర్తిస్తారు. ప్రత్యర్థులపైన దృష్టిని కేంద్రీకరిస్తారు. విద్యా సంబంధిత విషయాలు, రాజకీయ వ్యవహారాలు దైవానుగ్రహం వలన చక్కబడతాయి. సహోదరీ వర్గమునకు మీ శక్తికి మించి సహాయపడవలసి వస్తుంది. సాదా సీదా పనులకు కూడా తాము ఆందోళన పడి మిమ్మల్ని ఆందోళనకు గురి చేసే వారు ఎదురు అవుతారు. ముఖ్యమైన పత్రాలు చేతికి అందుతాయి.

**మూడవ వారం :** దీర్ఘకాలిక సమస్యలు తీరతాయి. కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపు తారు. సకాలంలో పనులు పూర్తి చేస్తారు. దూర బంధువుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. సన్నిహితుల నుండి సహకారం లభిస్తుంది. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. జీవితభాగస్వామి నుండి ఆస్తి లాభం పొందుతారు. స్థలాలు, గృహం, వాహనాలు కొనుగోలు చేస్తారు. రాజకీయ, వైద్యరంగాల వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. శత్రువులు సైతం మిత్రులుగా మారి సహాయ సహకారాలు అందిస్తారు.

**నాలుగవ వారం :** పెట్టుబడులకు తగిన లభాలు పొందుతారు. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. మిత్రుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. బాధ్యతలు పెరిగినా సమర్ధవంతంగా నిర్వహిస్తారు. జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. మీ నైపుణ్యం వెలుగులోకి వస్తుంది. ఉద్యోగ, వివాహ యత్నాలు ఫలిస్తాయి. ఉన్నత పదవుల్లో ఉన్నవారిని కలుసుకొని ముఖ్యమైన విషయాలపై చర్చిస్తారు. ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదుర్చుకుంటారు. నూతన వస్తు, వస్త్ర లాభం పొందుతారు.

# అక్టోబరు - 2014
# రాశిఫలాలు
# <u>వృషభం</u>

**మొదటి వారం :** వ్యతిరేక వాతావరణంలోను అనుకూల ఫలితాలను సాధిస్తారు. “ స్వంత మనుషులు ఆత్మీయులని భావించిన వారికోసం మీ పరపతిని ఉపయోగించి మరి సహకరిస్తారు. జీవిత సారం ఏమిటి అనే వైర్యధోరణిని కనబరుస్తారు. ఇందుకు ప్రత్యేక కారణాలు ఉండవు. ప్రత్యర్థుల నుండి గట్టి పోటీని ఎదుర్కొంటారు. అయినా నిలబడతారు. విదేశీయాన ప్రయత్నాలు సానుకూల పడతాయి. ముందుచూపుతో వ్యవహరించగలుగుతారు. క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తారు. నిత్యం సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించండి. స్వయంకృతాపరాధాలు చోటు చేసుకోకుండా జాగ్రత్త పడగలుగుతారు.

**రెండవ వారం:** పనులన్నీ ఆశావహంగా పూర్తి కాగలవు. ప్రయత్నాలలో పురోగతిని సాధిస్తారు. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. దూర ప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. కొత్త కార్య క్రమాలకు శ్రీకారం చుడతారు. కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. నూతన విషయాలు గ్రహిస్తారు. చిన్ననాటి మిత్రులను కలిసి కష్టసుఖాలు  చర్చిస్తారు. ఆస్తి విషయాలలో నూతన ఒప్పందాలు కుదుర్చుకుంటారు. దీర్ఘకాలిక సమస్యలు తీరతాయి. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. పలుకుబడి పెరుగుతుంది. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**మూడవ వారం :** ఆర్థికపరమైన లావాదేవీలు నిరాశకు గురి చేస్తాయి. నూతన పెట్టుబడుల విషయంలో నిదానం అవసరం. ఆరోగ్యం, వాహనాల విషయంలో మెలకువ అవసరం. నిత్యం తెల్లజిల్లేడు వినాయకున్ని పూజించడం చెప్పదగిన సూచన. వృత్తి,వ్యాపారాలలో స్వల్పమైన మార్పులు చోటు చేసుకుంటాయి.  విదేశీ పర్యటనలు లాభిస్తాయి. దూరప్రాంతాల నుండి  అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. జీవిత భాగస్వామి నుండి ధన వస్తు లాభాలు పొందుతారు. నూతన మిత్రులతో పరిచయాలు ఏర్పడతాయి.

**నాలుగవ వారం :** వాయిదా వేయుటకు వీలులేని పరిస్థితులో నిర్మొహమాటముగా మీ అభిప్రాయములను తెలియజేయవలసి వస్తుంది. వృత్తి పనుల వారికి అనూకూలం. శారీరక మానసిక శ్రమ అధికంగా ఉంటుంది. ధనం సర్దుబాటు చేసుకోవడం కష్టతరంగా పరిణమిస్తుంది. క్రెడిట్కార్డు వినియోగం అధికమవుతుంది.సందర్భోచితమైన నిర్ణయాలు తీసుకొని లాభపడగలుగుతారు. డాక్యుమెం ట్స్లో అవసరమైన మార్పులను చేస్తారు. అన్నివిధములుగా జాగ్రత్తను వహించాలి. అని నిర్ణయించు కుంటారు. మికు అన్యాయం జరిగినదని భావించిన ప్రతివిషయంలో న్యాయపోరాటం చేస్తారు.

# నవంబరు - 2014
# రాశిఫలాలు
# <u>వృషభం</u>

**మొదటి వారం :** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. చేపట్టిన కార్యక్రమాలు సాఫీగా సాగుతాయి. సన్నిహితుల నుండి శుభవార్తలు అందుకుంటారు. స్థిరాస్తి వృద్ధి చెందుతుంది. గృహం, వాహనాలు, స్థలాలు కొనుగోలు చేస్తారు. శుభకార్యాలలో పాల్గొంటారు. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధిని సాధిస్తారు. ఉద్యోగాలలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. కుటుంబ సభ్యులను కలిసి విందు, వినోదాలలో పాల్గొంటారు. ప్రయాణాలు లాభిస్తాయి. నిత్యం ఎరుపు రంగు వత్తులతోత దీపారాధన చేయండి.

**రెండవ వారం :** పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు. కుటుంబంలో శుభకార్యాలు జరుగుతాయి. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఎంతో సన్నిహితంగా ఉన్నవారు మీకు విరుద్ధంగా మారి  మిమ్మల్ని నిందారోపణలకు గురి చేస్తారు. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఇంక్రిమెంట్లు లభిస్తాయి. రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి అనుకూలం. సంతానక్షేమం కోసం, మీ భవిష్యత్తుకోసం ఎక్కువగా యోచిస్తారు. నిత్యం తెల్లజిల్లేడు వినాయకునికి పూజించడం చెప్పదగినది.

**మూడవ వారం :** చేపట్టిన కార్యక్రమాలలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. వృత్తి,వ్యాపారాలలో స్వల్ప మార్పులు చోటు చేసుకుంటాయి. నిత్యం అష్టగణపతిని పూజించండి. ఉద్యోగులకు ఆకస్మిక బదిలీల సూచన. కళా,రాజకీయ రంగాల వారికి విదేశీ పర్యటనలు జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలను చేపట్టాలనుకుంటారు. క్రయవిక్రయాలలో స్వల్ప లాభాలు పొందు తారు.  సోదరులను కలుసుకొని సంతోషంగా గడుపుతారు. నిత్యం గృహంలోనూ వ్యాపార కేంద్రంలోనూ అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయడం మీకు చెప్పదగిన సూచన.

**నాలుగవ వారం :** వృత్తి, ఉద్యోగాల పరంగా మీ వ్యక్తిగత  రహస్య సమాచారం ఇతరులకు చేరుతుంది.  ఇది మీ నిర్లక్ష్యం వల్లనే జరుగుతుంది. మీ వైరి వర్గానికి కొమ్ముకాస్తున్న వారు బలహీనులవడం మీకు ఆయాచిత వరంగా మారుతుంది.  ఆర్థిక పురోభివృద్ధి,  పొదుపు మొదలగు అంశాలు నామమాత్రంగా ఉంటాయి. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. మహోన్నతమైన పనులు సాధించు కొనడానికి మహోన్నత వ్యక్తుల సహకారం అవసరం లేదని నిరూపించడానికి విఫలయత్నం చేస్తారు.జీవిత భాగస్వామితో సఖ్యత చాలా విషయాలను ప్రభావితం చేస్తుంది. సంతాన పురోభివృద్ధికి విశేషంగా శ్రమించి సత్ఫలితాలు సాధిస్తారు.

# డిసెంబరు - 2013
# రాశిఫలాలు
# <u>వృషభం</u>

**మొదటి వారం :** ఈ వారం ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. పరిచయాలు పెరుగుతాయి. సంఘసేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. విలువైన వస్తువులు వస్త్రాలు కొనుగోలు చేస్తారు. అందరిలోనూ గుర్తింపు లభిస్తుంది. చిన్ననాటి మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. భూములు, భవనాలు, గృహం, కొనుగోలు యత్నాలు సాగిస్తారు. వృత్తి,వ్యాపారాలలో లాభాలు పొందుతారు. కార్యాలయం లో చికాకులు కొంతవరకు తొలగిపోతాయి. రాజకీయ, కళారంగాల వారికి అనుకూలంగా ఉంటుంది. లక్ష్మీతామర వత్తులతో నిత్యం శ్రీమహాలక్ష్మీదేవి సన్నిధిలో దీపారాధన చేయండి.

**రెండవవారం :** మీరు ఆశించిన ఉత్తరాలు జవాబులు ఫలితాలు ఈ వారంలో మీకు అందక పోవచ్చు. పుణ్యక్షేత్రాలకు, తీర్థయాత్రలకు దైవ దర్శనానికి మీరు వేసుకున్న కొన్ని ప్రణాళికలు కార్య రూపం దాలుస్తాయి. శ్రమకు తగిన ఫలితం చేతికందలేదని విచారించకండి వారాంతానికి మంచి ఫలితాలు చవిచూస్తారు. చిన్న నాటి స్నేహితునితో కలిసి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటారు. విందు, వినోదాలలోచురుకుగాపాల్గొంటారు. వాహన సౌఖ్యం పొందుతారు. ఆహార ఆరోగ్య సూత్రాలను పాటిస్తారు. మానసిక వత్తిడి నుండి బయటపడటానికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తారు.

**మూడవ వారం :** ముఖ్యమైన కార్యక్రమాలలో ఎదురైన ఆటంకాలను అధిగమిస్తారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. సన్నిహితుల నుండి సహాయ సహకారాలు అందుకుంటారు. జీవిత భాగస్వామితో స్వల్ప విభేదాలు తలెత్తుతాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనడం వలన మానసిక ప్రశాంతత పొందుతారు. సంతాన విద్యా విషయంలో ఒక స్థిరమైన నిర్ణయం తీసుకుంటారు. మీ ఆధ్వర్యంలో నడిచే సంస్థలకు కొన్ని అవార్డులు రావచ్చు. ఆరావ ళికుంకుమతో మహాలక్ష్మీ అమ్మవారిని పూజించండి.

**నాలుగవ వారం :** ముఖ్యమైన ఒకానొక విషయంలో ఏ నిర్ణయం తెలుసుకోలేని సందిగ్ధావస్థను ఈ వారంలో ఎదుర్కోవలసి ఉంటుంది. దూరపు బంధువులనుండి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు. శరీర ఆరోగ్యం గురించి తగిన జాగ్రత్తలు ముందుగానే తీసుకోవలసి వుంటుంది. ముఖ్యమైన కార్యక్రమాలు వాయిదా పడకుండా చూడండి. అకాల భోజనం, శారీరక శ్రమ ఈ వారం అని వార్యం. వ్యాపార లావాదేవీలలో ముఖ్యంగా అమ్మకాలలో నష్టం వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. జాగ్రత్త వహించండి. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.